## గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ సి.వి.నాగార్జున రెడ్డిమరియు
## గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్

## సి.ఎమ్.ఎ.నెం.731/2016తేదీః 26.09.2016

తీర్పు:(గౌరవనీయ న్యాయమూర్తి *శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి గారిచే వెలువరించబడెను)*

మధ్యంతర ఉత్తర్వుల దశలో, ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు విచారణ మరియు పరిష్కారము కొరకు తీసుకొనబడింది.

మేము, అప్పీలుదారు తరపు విద్యావంతుడైన న్యాయవాది శ్రీ. బి.వి.రామారావు మరియు ప్రతివాది తరపు విద్యావంతుడైన న్యాయవాది శ్రీ. చంద్రశేఖర్ ఇలపకుర్తిల వాదనలు విన్నాము.

విద్యావంతులైన XII అదనపు జిల్లా జడ్జి, పిఠాపురం కోర్టులో క్రయ ఒప్పందము యొక్క షరతుల ప్రకారము అమలు కొరకు అప్పీలుదారుడు, ఓ.ఎస్.నెం.8/2016 ను దాఖలు చేసెను.దావా పెండింగులో ఉండగా ,షెడ్యూలు ఆస్తిని అన్యాక్రాంతము చేయుట నుండి నిరోధించుచూ తాత్కాలిక ఇంజక్షన్ కొరకు, ఐ.ఎ.నెం.207/2016ను కూడా దాఖలు చేసెను. కక్షిదారుల తరపు వాదనలను పరిగణించుచూ, మరియు వారికి ప్రాతినిధ్యము వహించిన విద్యావంతులైన న్యాయవాదుల వాదనలు విన్న తరువాత క్రింది కోర్టు పేర్కొన్న ఐ.ఎ.ను కొట్టి వేసినది. పేర్కొనబడిన ఉత్తర్వు వలన వ్యధితుడై, అపజయము పొందిన వాది ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలు వేసెను.

ఇరు పక్షముల వాదనలు విన్న తరువాత, క్రింది కోర్టు దరఖాస్తును

కొట్టివేయుటకు బలమైన కారణములను నమోదు చేసినదను అభిప్రాయములో మేమున్నాము. ఏదైనా సందర్భములో, ఆస్తి బదిలీ చట్టము 1882 లోని సెక్షన్-52, క్రింద ప్రతివాది మూడవ వ్యక్తికి ఆస్తిని బదిలీచేసినప్పటికీ, అప్పీలు దారుని ప్రయోజనాలను కాపాడును.

అటువంటి సందర్భములో, దావా ఫలితమునకు మూడవ వ్యక్తి బద్ధుడై ఉండవలెను.

ఈ నేపథ్యంలో క్రింది కోర్టు ఉత్తర్వులో కలుగ చేసుకొనుటకు మేము సుముఖముగా లేము, దావా పెండింగులో ఉండగా ప్రతివాది దావా షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతము ఏమైనా చేసియున్నట్లయితే, అది ఫలితమునకు లోబడును, మరియు కొనుగోలుదారు(లు) దావా ఫలితమునకు బద్ధుడై ఉండును అనే అభిప్రాయంతో సివిల్ మిస్లేనియస్ అప్పీలు కొట్టివేయబడింది.

అప్పీలు కొట్టివేయబడిన క్రమంలో, మధ్యంతర ఉపశమనము కొరకు అప్పీలు దారుడు వేసిన సి.ఎం.ఎ.ఎం.పి. నెంబరు.1487/2016 నిష్ఫలమైనదిగా కొట్టి వేయబడినది.

(సి. వి. నాగార్జున రెడ్డి, న్యాయమూర్తి)

(జి. శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి.)

*26 సెప్టెంబర్, 2016*